

గిరిజన నాయకులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

## 'బాల్కొండ'కే మొట్టమొదటగా


# తీజ్ భవనాలు

- తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- 3వేల మందికి 7వేల ఎకరాల పోడు పట్టాలు పంచాం
- తీజ్, సేవాలాల్ భవనాలకు రూ. 2.50కోట్లు ఇస్తున్నాం
- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- మంత్రి ప్రశాంత్‌రెడ్డి
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి సేవాలాల్ భవనాలకు ప్రొసీడింగ్ కాలపీల అందజేత

భీమ్‌గల్,అక్టోబర్ 3 : సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలోనే మొట్టమొదటగా బాల్కొండ నియోజకవర్గంలోనే తీజ్ భవనాలకు నిధులిస్తున్నామని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని, తండాలను జీపీలుగా చేసిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వేముల.. రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి బాల్కొండ నియోజకవర్గంలో తీజ్, సేవాలాల్ భవనాల నిర్మాణానికి నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి తండాకూ జీపీ భవనాలతోపాటు బీటీ రోడ్లు వేసుకున్నామని, ఇంటింటికీ భగీరథ నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. 3వేల మందికి 7వేల ఎకరాల పోడు పట్టాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. ఇప్పుడు సేవాలాల్, తీజ్ భవనాల నిర్మాణానికి రూ. 2.50కోట్ల ప్రొసీడింగ్స్ ఇచ్చామన్నారు. మానాల ప్రాతంలోని తండాల్లో లింక్ రోడ్లను నిర్మిస్తున్నామని, అటవీశాఖ అనుమతులను తెచ్చి మానాల-మరిమడ్ల రోడ్డు వేస్తున్నామని చెప్పారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న తనను ఆశీర్వదించాలని మంత్రి వేముల కోరారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని, మీకు అండగా నిలబడిన వారికే మద్దతివ్వాలన్నారు. అనంతరం పట్టణంలోని రాథం చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను మంత్రి ప్రారంభించారు. ఉదయం వంద పడలకల దవాఖాన, అప్రోచ్ రోడ్డు తదితర పనులకు శంకుస్థాన చేశారు.

### సీఎం కేసీఆర్‌కు కుడిభుజం వేముల: మంత్రి సత్యవతి రాథోడ్

సీఎం కేసీఆర్‌కు మంత్రి ప్రశాంత్‌రెడ్డి కుడిభుజం లాంటివారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. స్వయంగా ఇంజినీర్ అయిన వేముల.. రాష్ట్రంలో చేపట్టిన అనేక చారిత్రాత్మక కట్టడాల్లో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమని కొనియాడారు. తండ్రి సురేందర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రూ. వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. పునర్జీవ పథకం ద్వారా రైతుల సాగునీటి గోస తీర్చిన వేములకు మద్దతుగా నిలువాలని కోరారు. కేసీఆర్ పాలనలో గిరిజనులకు స్వర్ణ యుగం వచ్చిందన్నారు. గిరిజన రిజర్వేషన్‌ను ఆరు నుంచి పది శాతానికి పెంచడంతో విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో 3416 తండాలను గిరిజన బిడ్డలే పాలకులుగా అభివృద్ధి చేసుకుంటున్నారని అన్నారు. 188 గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, రాష్ట్రంలోని ఏడు యూనివర్సిటీల్లో గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూ.140 కోట్లతో హాస్టళ్లను నిర్మించినట్లు చెప్పారు. గిరిజన రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ ప్రభుత్వం తొక్కిపడేసిందని ధ్వజమెత్తారు. గిరిజనులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పార్లమెంట్‌లో సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ములుగులో గిరిజన యూనివర్సిటీ ప్రకటన.. ప్రధాని మోదీ మోసపూరిత కుట్రగా పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం 2014 నుంచి పోరాడితే అన్యాయం చేశారని, యూనివర్సిటీ ఏర్పాటుకు అడ్డుపడ్డ ద్రోహులు నేడు ఎన్నికల సమయంలో రూ. 900కోట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రూ. 9 లక్షల కోట్లు ఇచ్చినా గిరిజనుల బిడ్డలు బీజేపీని నమ్మబోరని అన్నారు. ఒక అవకాశం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ఏం ముఖం పెట్టుకొని అడుగుతున్నాడని ప్రశ్నించారు. 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్.. తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆశలన్నీ అడియాశలే అవుతాయన్నారు. తెలంగాణలో రూ. 4వేల పింఛన్ ఇస్తామంటున్న కాంగెస్.. ఇతర రాష్ట్రాల్లో రూ. 700మాత్రమే ఇస్తున్నదని గుర్తుచేశారు. అక్కడ అమలుచేయని సంక్షేమ పథకాలు తెలంగాణాలో ఎలా ఇస్తారో చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసిరా బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. అంతకుముందు మంత్రి సత్యవతి రాథోడ్‌కు బంజారాలు ఘనస్వాగతం పలికారు. మంత్రి వేముల పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మంత్రులిద్దరూ గిరిజన మహిళలలతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలోఫ్యామిలీ అండ్ హెల్త్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతా సురేందర్, జడ్పీటీసీ రవి, రైతు నాయకుడు కోటపాటి, జిల్లా బంజారా సంఘం అధ్యక్షుడు చంద్రునాయక్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

### రెండు పంటలకు సాగునీరు..

వట్టిపోయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు సీఎం కేసీఆర్ సహకారంతో పూర్వవైభవం తీసుకొచ్చారు పోచారం. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నాన్ కమాండింగ్ ఏరియాలో గట్టు మీది గ్రామాలకు సాగు సాటి కోసం నిజాంసాగర్ ప్రధాన కాలువ నుంచి డిస్ట్రిబ్యూటరీల ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లు అందించేలా రూ.200కోట్లతో సిద్దాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రూ.150కోట్లతో చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను అమలు చేయిస్తున్నారు. మరోవైపు నిజాంసాగర్ ప్రధాన కాలువ మరమ్మతులు, కట్ట బలోపేతం కోసం రూ.150కోట్లతో పనులు చేపట్టారు. ప్రస్తుతం సాగు నీటి సౌకర్యం పెరగడంతో బాన్సువాడ నియోజకవర్గంలో లక్షన్నర ఎకరాల్లో ఏటా రెండేసి పంటలు పండుతున్నాయి













ప్రారంభానికి సిద్ధమైన ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాలు

### హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా..

బాన్సువాడ హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. బాన్సువాడ సామాజిక దవాఖాన జిల్లా దవాఖానగా మారింది. ప్రత్యేకంగా మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటైంది. బాన్సువాడ దవాఖాన సాధారణ ప్రసవాల్లో నిత్యం రికార్డులు సృష్టిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంసలను అందుకుంటోంది. బాన్సువాడ మాతా శిశు సంరక్షణా కేంద్రంలో నవజాత శిశువులకు పుట్టిన గంటలోపే పసిబిడ్డకు ముర్రుపాలు పట్టించే విధానం అమలు చేస్తుండటంతో బ్రెస్టు ఫీడింగ్ ఫ్రెండ్లీ ఇన్షియేటివ్ అవార్డును దక్కించుకుని జాతీయ స్థాయిలో గుర్తింపును పొందింది.

కార్పొరేట్ తరహాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బాలికల, బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు అయ్యాయి. నర్సింగ్ కళాశాల, బీర్కూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, రుద్రూర్‌లో ఫుడ్ అండ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల విద్యాలయాలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు కోకొల్లలుగా ఉన్నాయి. తెలంగాణ తిరుమల తిరుపతి ఆలయంగా ప్రసిద్ధి గాంచిన బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ వెంకన్న కొండను కేసీఆర్ ఆశీస్సులతో అద్భుతంగా తీర్చిదిద్దారు. ఒక్క బాన్సువాడ పట్టణంలో రూ. 650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.

### వేలాదిగా తరలిరావాలి



బాన్సువాడ నియోజకవర్గానికి భారీగా నిధులు ఇస్తూ ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న కేసీఆర్, కేటీఆర్, స్పీకర్ పోచారంలకు ధన్యవాదాలు తెలిపే అవకాశం వచ్చింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి రావాలి.

**- పోచారం భాస్కర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్**

## ప్రగతి మేడ.. బాన్సువాడ

స్పీకర్ పోచారం నాయకత్వంలో బాన్సువాడ ప్రగతిపథంలో దూసుకుపోతున్నది. డబుల్ బెడ్‌రూం ఇండ్లు సహా ఇతర అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ముందున్నది. ఒకప్పుడు మున్సిపాలిటీగా కూడా లేని ఈ పట్టణం స్పీకర్ చొరవతో తెలంగాణలోనే నంబర్‌వన్‌గా ఎదిగింది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని పోచారం అద్భుతంగా తీర్చిదిద్దారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు అంటేనే బాన్సువాడ నియోజకవర్గం గుర్తుకొచ్చేలా.. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా 11 వేల ఇండ్లు మంజూరు చేయించిన ఘనత స్పీకర్‌కే దక్కింది. అందులో సగానికి పైగా నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయగా, మిగతావి త్వరలోనే లబ్ధిదారుల చేతులకు అందబోతున్నాయి. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న బాన్సువాడ నియోజకవర్గంలో రూ.10వేల కోట్లతో మౌలిక సదుపాయాలు, సంక్షేమ ఫలాలు ప్రజల దరికి చేరుకున్నాయి. సర్వ సౌకర్యాలతో బాన్సువాడ పట్టణం కొంగొత్తగా మారింది. అన్ని గ్రామాలకు సింగిల్ బీటీ రోడ్లు, మండల కేంద్రాల నుంచి నియోజక వర్గం కేంద్రానికి అటాచ్ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారాయి. పోచారం ప్రత్యేక చొరవతో అటవీ ప్రాంతం గుండా బాన్సువాడ - కామారెడ్డి రహదారిని నిర్మించారు. సుమారు 6 కిలో మీటర్ల మేర అటవీ శాఖ క్లియరెన్సులు తీసుకువచ్చి బీటీ రోడ్డు వేయించడంతో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాలకు ఎంతో లాభం జరుగుతోంది. వాగులు, వంకల్లో, మంజీర నదిపై వంతెనలు, గ్రామాలు, తండాల్లో రూ.600కోట్లతో రోడ్లు వేయించారు.



సభావేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

- నేడు బాన్సువాడకు ఐటీశాఖ మంత్రి
- రూ.135 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ పోచారం
- గులాబీమయమైన పట్టణం
- 50 వేల మందితో బహిరంగ సభ


# రాముడొస్తున్నాడు

బాన్సువాడ, అక్టోబర్ 3:

బాన్సువాడ నియోజకవర్గానికి నేడు (బుధవారం) ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ నియోజకవర్గంలో రూ. 135 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించనున్నారు. రామన్న రాక నేపథ్యంలో ఏర్పాట్లను స్పీకర్ పోచారం మంగళవారం పరిశీలించారు. హెలీప్యాడ్, సభాస్థలితో పాటు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న ప్రాంతాల్లో పర్యటించిన ఆయన అధికారులు, పోలీసులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు బాన్సువాడకు రానున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో భారీ ఏర్పాట్లు జరుగున్నాయి.

### రూ. 135 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

బాన్సువాడ మున్సిపాలిటీలో మంత్రి కేటీఆర్ భారీగా అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం పట్టణానికి చేరుకోనున్న రామన్న.. తొలుత దళితుల అభ్యున్నతి కోసం రూ.1.50 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ భవన్‌ను, అలాగే, పట్టణ ప్రజల ఆహ్లాదం కోసం రూ.4 కోట్లతో నిర్మించిన మల్టీ జనరేషన్ పార్కు, చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించనున్నారు. రూ. 2 కోట్లతో నిర్మించనున్న ధోబిఘాట్‌కు, రూ. 37.50 కోట్లతో నిర్మించనున్న ఏరియా దవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే, 3కోట్లతో నిర్మించిన మున్సిపాలిటీ కార్యాలయం, రూ. 1.50 కోట్లతో నిర్మించి ఆర్డీవో ఆఫీసు, రూ. 85 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించనున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభిస్తారు. అనంతరం వీక్లీమార్కెట్‌లో 50 వేల మందితో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించనున్నారు.



మల్టీ జనరేషన్ పార్కు

### భారీగా ఏర్పాట్లు..

రామన్న రాక నేపథ్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఘనంగా స్వాగతం పలకనున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి జనాన్ని బహిరంగ సభకు తరలివచ్చేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. 50వేల మందికి సభకు వస్తారని అంచనా వేసిన బీఆర్ఎస్ నాయకులు..ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. రామన్న రాక సందర్భంగా బాన్సువాడ పట్టణం కేటీఆర్, పోచారం ఫ్లెక్సీలు, కటౌట్లతో గులాబీవనంగా మారింది.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

FOR LEASE/RENT
★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియడిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007
NTZ-309190

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

ANAGHA
స్టాఫ్ కావలెను
10 AM to 10 PM / 1 PM to 10 PM
DAILY 500/-
9666195977, 9618195307

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.